# సూర్య

చిత్తూరు జిల్లా | తిరుపతి జిల్లా

సోమవారం | 22 జనవరి 2024 | పేజీలు 8


జి జే యం ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు

## జన్మదిన వేడుకలు


వివరాలు 2లో






# వివాదం నుండి ప్రారంభం వరకు

ఎందరో అపూర్వ భక్తజనుల త్యాగఫలంతో 1959-2024 అయోధ్య చరిత్ర

ఓమహా పురుషుడి మాటలతో విచ్చరపోయిన సుప్రీమ్ కోర్ట్

వినుడు వినుడు పాఠకులారా

ఈ అయోధ్య రాముని గాధ

(మేజర్ న్యూస్ నెట్వర్క్)



విన్నవారికి విన్నంత.. చూసిన వారికి తరించినంత జన్మజన్మల పుణ్యఫలం ఆ అయోధ్య మందిర దర్శనం. జైశ్రీరామ్... వివాదం నుండి ప్రారంభం వరకు. ఎందరో అపూర్వ భక్తజనుల త్యాగఫలంతో ఆ మహా పురుషుడు రామభద్ర ఆచార్య మాటలతో నివ్విర పోయిన హైకోర్టు, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తులు. ఇలా చెప్పుకుంటూ కేకే నాయర్ ఆయనకు అయోధ్యకు ఉన్న లింకులు వినుడు వినుడు పాఠకులారా ఈ అయోధ్య రాముని గాధ అంటూ మేజర్ న్యూస్ ప్రత్యేక కథనాన్ని


వివరాలు 2లో


మానసిక ఉల్లాసానికి

## క్రీడలు అవసరం

జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి




వివరాలు 4లో


ఏఎన్ఎంలపై సర్వేల భారం

# 10 సర్వేలతో బేజారు



- తాజాగా కుల గణన సర్వే భారం కూడా వీరిపైనే..
- అసంతృప్తిలో ఉమ్మడి జిల్లాలోని ఏఎన్ఎంలు..

తిరుపతి, మేజర్‌న్యూస్ బ్యూరో:

ఏఎన్ఎం (ఆక్సిలరీ నర్సింగ్ వైపరీ) ల బా ధ్యత ఆరోగ్య సంరక్షణ రోగులకు మందులు అందించడం తోపాటు రికార్డుల నిర్వహణ చేయాలి. కానీ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం వా రు పై పని భారంతో పాటు వివిధ రకాల స ర్వేలు, యాప్‌లతో వారు సతమ తమ వుతు న్నారు. పదో తరగతి అర్హతతో ఏఎన్ఎం అభ్యసించిన వారి చేత కంప్యూటర్ ఇతర యాప్ తో ఆన్లైన్.లో ప్రభుత్వం పలు ప నులు చేయిస్తున్నది. దానికి తోడు ఇటీవల జగ నన్న ఆరోగ్య సురక్ష సర్వే, బీసీ జీ,టీకా స ర్వే, కుష్టి వ్యాధి నియంత్రణ సర్వే, ఫీవర్ స ర్వే, గర్భిణీలు బాలింతలు రోజువారి వివ రాలు నమోదుతో పాటు పిల్లలకు టీకాలు కు టుంబ నియంత్రణ, ఆపరేషన్ చేయించాలి. హిమోగ్లోబిన్ పరీక్షలు ఆన్లైన్ చేయాలి. జగనన్న ఆరోగ్య సురక్ష రెఫరల్ కేసులను పర్యవేక్షించ డంతోపాటు ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం వివరాలు ఆన్లైన్ చేయడంతో పాటు అను మోల్ పోర్టల్, గూగుల్ షీట్ ఇలా ఇప్పటికే వారిపై పని భారం తో సతమతమ వుతున్నారు.


మిగతా 2

## లా' కోర్సులలో స్పాట్ అడ్మిషన్స్

**తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని, లా విభాగంలో ఎల్.ఎల్.బి 5 సంవత్సరాలు (7 సీట్లు), ఎల్.ఎల్.బి 3 సంవత్సరాలకు (13 సీట్లు), ఎల్.ఎల్.బి (8 సీట్లు) కన్స్ టిటుష్నల్ లా, లేబర్ లా, హ్యూమన్ రైట్స్ లా 2 సంవత్సరాల కోర్సులలో 23 నుంచి 26 వరకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహించినట్లు న్యాయ విభాగం అధిపతి తెలిపారు. ఏపీ లా సెట్2023, ఏపీపీ జిఎల్ సెట్ 2023 పరీక్షలలో క్వాలిఫై అయినవారు స్పాట్ అడ్మిషన్లుకు అర్హులని తెలిపారు. ఈ కోర్సులో అర్హులైన విద్యార్థినులు విద్యార్హత పత్రాలు, గుర్తింపు కార్డు, ఫోటోలు, ర్యాంకు కార్డు తీసుకురావాలని సూచించారు. స్పాట్ అడ్మిషన్లో చేరిన విద్యార్థినులకు ఫీజు రీయింబర్స్మెంట్, హాస్టల్ వసతి లభించుదని తెలియజేశారు.

## అబాకస్ విద్యార్థులకు బహుమతులు ప్రదానం

**తిరుపతి అర్బన్, మేజర్ న్యూస్:**
ఆన్‌లైన్ మాధ్యమం ద్వారా అబాకస్ శిక్షణ పొందిన విద్యార్థులకు బహుమతులను ఆర్.కె.అబాకస్ ఛైర్మన్, డైరెక్టర్ డాక్టర్ ఆర్.కె.రెడ్డి విమల ఆదివారం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆర్.కె.రెడ్డి విమల మాట్లాడుతూ స్థానిక ఎం.ఆర్.పల్లి కూడలి నందు గల ఆర్.కె.అబాకస్ శిక్షణా కేంద్రం నందు ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ ద్వారా విద్యార్థులకు గత 13 సంవత్సరాలుగా శిక్షణ ఇస్తూ ఎంతో మంది విద్యార్థిని విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును దిశానిర్దేశం చేస్తున్న ఏకైక శిక్షణ సంస్థగా తిరుపతి నందు ఆర్.కె.అబాకస్‌కు ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆన్‌లైన్ అబాకస్ శిక్షణ ఇస్తూ, అందులో ప్రావీణ్యత చూపినటువంటి హైదరాబాద్‌కు చెందిన విద్యార్థి ఆద్విక్ 3వ విభాగం నందు ప్రథమ బహుమతి పొందారన్నారు. ఈ సందర్భంగా సంస్థ ఛైర్మన్ డాక్టర్ రామక్రిష్ణారెడ్డి, డైరెక్టర్ ఆర్.కె.విమల, అధ్యాపక బృందం బి.ప్రతాప్‌రెడ్డి అభినందనలు తెలిపారు. అదే విధంగా విద్యార్థి తల్లిదండ్రులు కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వర స్వామి వారి దర్శన అనంతరం విచ్చేసి ఆర్.కె.అబాకస్ సంస్థ నందు బహుమతి పొందడం పూర్వజన్మ సుకృతమని తెలిపారు. ఆర్.కె.అబాకస్ సంస్థ ద్వారా జాతీయ, అంతర్జాతీయంగా ఆన్‌లైన్ ద్వారా అత్యుత్తమ శిక్షణ పొందుతున్న వందలాది విద్యార్థులకు మార్గనిర్దేశం చేస్తూ, వివిధ స్థాయిలలో బహుమతులు పొందుతున్నందుకు చాలా సంతోషంగా ఉందని సంస్థ డైరెక్టర్ తెలిపారు. సైనిక, రక్షణ రంగంలో, వార్తా పత్రికలు, పోలీస్ రంగాలలో పనిచేసే ఉద్యోగుల పేద విద్యార్థిని విద్యార్థులకు రాయితీతోపాటు శిక్షణ అందిస్తున్నామని చెప్పారు. విద్యార్థిని విద్యార్థులకు చక్కటి అబాకస్ శిక్షణ కొరకు మరిన్ని వివరాలకై 9989500074, 7386502450 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

# భారీ ర్యాలీతో గళమెత్తిన బీసీలు

- ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో బీసీలకు అధిక ప్రాధాన్యత కల్పించేది ఘనత టీడీపీదే
- ఎన్టీఆర్ ఆశయాలతో సంక్షేమ పథకాలు అమలు చేసిన నాయకుడి చంద్రబాబే
- ఇకనైనా బానిస బ్రతుకులకు స్వస్తీ పలకండి-తెలుగుదేశం పార్టీని గెలిపించండి
- జయహో బిసి సభలో పూతలపట్టు నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళిమోహన్



**ఐరాల, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ, జనసేన సంయుక్తంగా పూతలపట్టు నియోజకవర్గంలోని యాదమరి మండలం, జోడిచింతల గ్రామంలో జయహో బీసి సభ ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పూతలపట్టు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళీమోహన్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. జోడిచింతల గ్రామం వద్దకు చేరుకున్న డాక్టర్ మురళిమోహన్‌కి పూలమాల వేసి ఘనంగా ఆహ్వానం పలికి మేళతాళాలు నడుమ మురళీమోహన్ సభస్థలికి స్వాగతం పలికారు. యాదమరి మండలం నుంచే కాకుండా నియోజకవర్గంలోని ఐరాల,పూతలప ట్టు,బంగారు పాళ్యం, తవణంపల్లి తదితర మండలలనుంచి భారీ సంఖ్యలో టీడీపీ, జనసేన కార్యకర్తలు, ప్రజలు విచ్చేసి జయహో బీసీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి పూతలపట్టు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళీమోహన్ ప్రశంగిస్తూ... పరాయి పాలకుల చేతుల్లో ఉన్న భారతదేశంకు స్వాతంత్ర్యం తెచ్చుకునేందుకు కులము, మతం భేధం లేకుండా పోరాటం సాగిస్తే, దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత పాలన కొంతమంది చేతుల్లోకి వెళ్ళి పోవడం ద్వారా పరాయి వాళ్ళ పాలన కన్నా మన వాళ్ళ పాలనే కష్టతరంగా మారిపోతోందన్నారు. అలాంటి రోజుల్లో బడుగు బలహీన వర్గాల గురించి ఆలోచించే నాయకుడే లేని సమయంలో తెలుగుదేశం పార్టీని ఆవిర్భవించి ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించిన నాయకుడు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రమాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు అని గుర్తు చేశారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో బీసీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చిన నాయకుడు ఎవరైనా ఉన్నారా అంటే అది కేవలం చంద్రబాబు నాయుడు కె ఆ ఘనత దక్కిందన్నారు. పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు చేసి ప్రజాస్వామ్యంలో రాజకీయాలను బీసీల ఇళ్లకు చేర్చిన గొప్ప వ్యక్తి నందమూరి తారక రామారావు అని కొనియాడారు. ఎన్టీఆర్ ఆశయాలతో ఎన్టీఆర్ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తూ నారా చంద్రబాబు నాయుడు పరి పాలన అందించారని అన్నారు. చంద్ర బాబు నాయుడు క్యాబినెట్ లో ఒక్క బీసీలకు మాత్రమే అధిక ప్రాధాన్యత ఉంటుందని ఆయన తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం కు మొట్టమొదటిసారి బీసీ వ్యక్తిని ఈవోని చేసిన ఘనత చంద్రబాబుదేనన్నారు. టిటిడి ఛైర్మన్ గా కూడా బీసీలకు కేటాయించిన నాయకుడు చంద్రబాబు అన్నది ప్రతి బీసీ గుర్తుంచుకోవాలన్నారు. వైసీపీ పాలనలో బీసీలు టీటీడీలో ఈవోలుగా, ఛైర్మన్ గా ఉన్నారా అంటూ ఆయన ప్రశ్నించారు. బీసీలు చేత్తో తెలుగుదేశం జెండాను పట్టుకుంటే ఎన్టీఆర్ ను, తెలు గుదేశం పార్టీని బీసీలు గుండెల్లో పెట్టుకుంటారని తెలియజేశారు. ఆ నమ్మకాన్ని సాఫల్యం చేస్తూ తెలుగుదేశం పార్టీ ప్రతి కార్యక్రమంలోనూ బీసీలకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. వైసీపి నాయకుల దాష్టికానికి బలైన బీసీ కుటుంబాలను ఇప్పటి వరకూ పరామర్శించిన దాఖలాలు ఉన్నాయానని సీఎం జగన్ ను ప్రశ్నించారు. గత ఐదేళ్ళ కాలంలో ఇప్పటి వరకూ బీసీలకు న్యాయం జరిగిందా అని ప్రజలను అడిగారు. దమ్ముండే పార్టీ టిడిపి కాబట్టే బీసీలకు న్యాయం చేయడమే కాకుండా, బీసీలకు అధిక ప్రాధాన్య ఇస్తుందన్నారు. నందమూరి తారకరామారావు బీసీలకు గుండె ఐతే, చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్ లు ఇద్దరూ రెండు కిడ్నీలు, అలాంటి రెండు కిడ్నీలను జగన్మోహన్ రెడ్డి పాడు చేస్తుంటే ఊరుకుంటామా అని హెచ్చరించారు. వైసీపి ప్రభుత్వం బీసీలను నలిపేస్తున్న విషయం అందరూ గుర్తుంచుకోవాలని కోరారు. ఏనాడైనా బీసీలకు మంచి చేయాలనే ఆలోచన జగన్మోహన్ రెడ్డికి వచ్చిందా అని ఆయన అన్నారు. ఇకనైనా బానిస బతుకులకు స్వస్తి చెబుదామని సమర శంఖారామంను పూతలపట్టు నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళీమోహన్ అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర నాయుడు, మొదలియార్ సాధికారక కమీటీ రాష్ట్ర అధ్యక్షుడు సిఎంటి.త్యాగరాజన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు షణ్ముగరెడ్డి, నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు ధరణి ప్రకాష్, యదమరి మండలం బీసీ సెల్ అధ్యక్షుడు గోపి, మండల అధ్యక్షుడు మురాజీ యాదవ్, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కుమార్, జిల్లా జనసేన కార్యదర్శి ప్రసాద్, ఐరాల మండల అధ్యక్షుడు వి.గిరి ధ ర్ బాబు, మహిళా విభాగ అధ్యక్షురాలు లతబాబు నాయుడు,మాజీ ఎంపీపీ రాజమాణిక్యం, జిల్లా కార్యదర్శి హేమగిరి, కాణిపాకం మాజీ ఛైర్మన్ మణి నాయుడు, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఒల్లెరు అమర్‌నాథ్ నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి వెంకటేష్ రబ్బీ, జిల్లా వాణిజ్య సెల్ కార్యదర్శి విజయేంద్ర యాదవ్, మండల మహిళ అధ్యక్షురాలు చిత్ర, వాణిజ్య విభాగ అధ్యక్షుడు మురుగేష్, మైనారిటీ సెల్ అధ్యక్షుడు మునీర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు శివాజీ, తెలుగు యువత అధ్యక్షుడు గుణశేఖర్, మాజీ చిత్తూరు మార్కెట్ కమీటీ వైఎస్. ఛైర్మన్ ఆరణి బాలాజీ, ఎంపీటీసీ కుప్పస్వామి యాదవ్, సర్పంచ్ హేమయ్య నాయుడు, టిడిపి జిల్లా నాయకులు లక్ష్మీపతి నాయుడు, నియోజకవర్గం బీసీ సెల్ ఉపాధ్యాక్షుడు వెంకటేష్ గౌడ్, జిల్లా తెలుగు యువత కార్యదర్శి కే.జే.ఈశ్వర్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అశ్వీరదించి ఆదరించండి అభివృద్ధి చేస్తా : డాక్టర్ మురళీ మోహన్



**ఐరాల, మేజర్ న్యూస్ :** పూతలపట్టు నియోజకవర్గం పరిధిలోని ఐరాల మండలం, చిగరపల్లె దళితవాడలో పూతలపట్టు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళీమోహన్. ఆదివారం ఉదయం పర్యటించారు. ఈసందర్భంగా చిగరపల్లె గ్రామానికి చెందిన దళిత పురుషులు, దళిత మహిళలు భారీ ఎత్తున మురళీమోహన్‌కు ఘనంగా మంగళ హారతులు ఇచ్చి గ్రామంలోకి ఆహ్వానం పలికారు. అనంతరం క్రిస్టియన్ సోదరులతో చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తరువాత ఓం శక్తి మాల ధరించిన మహిళా శక్తులతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. యువతను, చిన్నారులను పలకరిస్తూ గ్రామమంతా పర్యటించిన డాక్టర్ కలికిరి మురళిమోహన్ ను దళితవాడ ప్రజలు ఆప్యాయంగా పక్కన చేర్చుకున్నారు. చిగరపల్లె గ్రామంతో డాక్టర్ కలికిరి ము రళిమోహన్‌కి ఉన్న అనుబంధంను గుర్తు చేసుకుంటూ దళితవాడ ప్రజలతో ముచ్చటించారు. పేద పిల్లలను విద్యావంతులుగా చేసి, దళితులను సంపదలో వాట అ ందించే మనసున్న నేత నారా చంద్రబాబు నాయుడు ఒక్కరే అని ప్రజలకు చెప్పారు. ఈ సారి మనమంతా టీడీపీకి అండగా నిలవాలని, విద్యార్థి దశలో ఎన్నో విజ యాలు అందుకున్న రాని ఆనందం చిగరపల్లె దళి తవాడలో పర్యటినప్పుడు, తనపై దళితవాడ ప్రజలు చూపిన ఆప్యాయత, ప్రేమతో కలిగిందని తన సంతోషాన్ని పూతలపట్టు నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళిమోహన్ చిగరపల్లె దళితవాడ ప్రజలతో ఆనందోత్సా వాన్ని పంచుకున్నారు. 2024 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు పవిత్రమైన ఓట్లు వేచి పూతలపట్టు తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులుగా ఆకండ విజయంతో గెలిపిస్తామని డాక్టర్ మురళీ మోహన్‌కు చిగరపల్లి దళితులు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కాణిపాకం ఆలయ ట్రస్టుబోర్డు మాజీ ఛైర్మెన్ సురేంద్రబాబు, ఐరాల మండల తెలుగు దేశం పార్టి అధ్యక్షలు వి.గిరి ధర్ బాబు,ఐరాల మండల మాజీ జిల్లా పరిషత్ సభ్యులు లత, మాజీ ఎంపిటిసి సభ్యులు నాగేశ్వర్ చౌదరి, కాణిపాకం గ్రామ పంచాయితీ మాజీ సర్పంచ్ మధుసూధన్ రావు, తెలుగుదేశం పార్టీ నాయకులు రాజేంద్ర, ఆడ్వేకేట్, చిట్టిబాబులతో పాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు,భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## స్పందనను సద్వినియోగం చేసుకోండి



తిరుపతి కార్పొరే షన్, మేజర్ న్యూ స్: దయల్ యువర్ కమిషనర్, స్పందనను సద్వినియోగం చేసుకో వాలని నగర పాలక సంస్థ కమి షనర్ హరిత ఆది వారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 10 నుం డి 11 వరకు డయల్ యువర్ కమీషనర్ 0877-22 27208 నంబరుకు ఫోన్ చేసి ప్రజలు తమ స మస్యలు తెలియజేయవచ్చని సూచించారు. అలాగే 11 నుంచి 12 గంట వరకు జరిగే స్పందనలో ప్రజ లు నేరుగా వచ్చి తమ పిర్యాదులు, అర్జీలు అంది ంచవచ్చని తెలిపారు. ఈ స్పందనలో ప్రజల సమ స్యలను తెలుసుకుని పరిష్కరిస్తారని, కావున స్పందన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమీషనర్ కోరారు.

## చిట్టి బాబును సన్మానించిన కిషన్ చంద్

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిట్టిబాబును ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ మరియు గంగాధర నెల్లూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గురుసాల కిషన్ చెందుఘనంగా సన్మానించారు. ఆదివారం మండలంలోని తెట్టు గుండ్లపల్లి గ్రామంలో కిషన్ చంద్ స్వగృహంలో ఆయనను సన్మానించారు. తెలుగుదేశం పార్టీకి పూర్వవైభం తీసుకురానున్నట్లు కిషన్ చందు తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నాగరాజు రెడ్డి, నాగార్జున, రమేష్ నాయుడు, రజనీకాంత్, మోహన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం..రా కదలిరా ప్రచారానికి శ్రీకారం



కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం, జనసేన నాయకులు, కార్యకర్తలు

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్ :** 2024 సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. ఆదివారం నగరం లోని ఒకటి రెండవ డివిజన్లకు చెందిన మురుకంబట్టు నందు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రా కదలిరా కార్యక్రమంను మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ జిల్లా సమన్వయకర్త రాజసింహులు ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నుంచి టికెట్ ఆశిస్తున్న గురజాల జగన్మోహన్, డీకే బద్రీనాథ్, చంద్ర ప్రకాష్, సి ఆర్ రాజన్, కటారి హేమలత, కాజూరు బాలాజీ, ఆరుగురు అభ్యర్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమలో ఎవరికి అధిష్టానం టికెట్ ఇచ్చినప్పటికీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, మాజీ కార్పొరేటర్ లు కంద ఇతర తెలుగుదేశం, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో మిస్ ఇండియా తేజస్వి మనోజ్ఞ



తిరుమల, మేజర్‌న్యూస్:తిరుమల శ్రీవారిని 2019 మిస్ ఇండియా టైటిల్ విన్నర్ తేజస్విని మనోజ్ఞ దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం విఐపి విరామ సమయంలో ట్రైనీ ఐఏఎస్ లతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు సమర్పిం చుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా.ఆలయ అధికా రులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసారు. ఆలయం వెలు పల ఇండియా టైటిల్ విన్నర్ తేజస్విని మనోజ్ఞ మాట్లా డు తూ.శ్రీవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉం దన్నారు. వచ్చే మాసంనా వివాహం కానుందని.వివాహానికి ముందు శ్రీవారి ఆశీస్సులు తీసుకున్నానని తెలిపారు .

## భక్తిసాగరంలో ముంచెత్తిన అయోధ్యకాండ అఖండ పారాయణం

**తిరుమల, మేజర్‌న్యూస్** :లోకకల్యాణం కోసం శ్రీవారిని ప్రార్థిస్తూ తిరుమలలోని నాదనీరాజనం వేదికపై ఆదివారం ఉదయం జరిగిన 6వ విడత అయోధ్యకాండ అఖండ పారాయణం భక్తులను భక్తిసాగరంలో ముంచెత్తింది. ఉదయం 7 నుండి 9 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమాన్ని ఎస్వీబీసీ ప్రత్యక్ష ప్రసారం చేసింది. అయోధ్యకాండలోని 18 నుండి 21వ సర్గ వరకు మొత్తం నాలుగు సర్గల్లో 199 శ్లోకాలు, యోగవాశిష్టం మరియు ధన్వంతరి మహామంత్రంలోని 25 శ్లోకాలు కలిపి మొత్తం 224 శ్లోకాలను పారాయణం చేశారు. ధర్మగిరి వేద పాఠశాల పండితులు డా.కె.రామానుజాచార్యులు, అనంత గోపాలకృష్ణ, డా. మారుతి శ్లోక పారాయణం చేశారు. అఖండ పారాయణంలో ధర్మగిరి వేద పాఠశాల, ఎస్వీ వేద విశ్వవిద్యాలయం అధ్యాపకులు, ఎస్వీ ఉన్నత వేదాధ్యయన సంస్థకు చెందిన వేద పారాయణదారులు, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయానికి చెందిన శాస్త్ర పండితులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు శ్రీనివాస్ బృందం "రామా సీతారామా అనే రామదాసు కీర్తనను కార్యక్రమ ప్రారంభంలో, "రాముని భజన సేయవే మనసా అనే నామ సంకీర్తనను చివరిలో రసరమ్యంగా ఆలపించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అధికారులు, పండితులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

## మానసిక ఉల్లాసానికి క్రీడలు అవసరం : జిల్లా ఎస్పీ



క్రీడల్లో పాల్గొన్న దృశ్యం

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్ :** శారీరక దృఢత్వానికి, మానసిక ఉల్లాసానికి క్రీడలు అవసరమని జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం నగరం లోని స్థానిక జిల్లా పోలీసు గ్రౌండ్ నందు జిల్లా పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ 2024 ను జిల్లా ఎస్పీ బెలూన్ లను ఎగురవేసి కాగడా వెలిగించి లాంఛనంగా క్రీడా పోటీలను ప్రారంభించారు. పోటీలలో పాల్గొనే జట్లను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నిత్యం విధి నిర్వహణలో సతమతమయ్యే పోలీస్ సిబ్బందికి మానసిక ఒత్తిడి నుండి ఉపశమనం కలిగించి వారిలో నిఘూడమై వున్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయాలనే లక్ష్యంతో వారిలో ఉన్న స్పోర్ట్ టాలెంట్ ను బయట పెట్టాలనే ఉద్దేశంతో క్రీడ లను ప్రారంబించామని, క్రీడలలో పాల్గొనే ప్రతి ఒక్కరు స్పోర్ట్ ను టీం వర్క్‌గా పాజిటివ్‌గా తీసు కొని ఆడాలని, అంతే కాకుండా స్పోర్ట్ వలన మీరు వ్యక్తి గతంగా కూడా ఎదగడానికి దోహద పడుతుందని ముఖ్యంగా వి.ఐ.పి, వి.వి.ఐ.పి వలన ఎక్కువ డ్యూటీలు ఉంటాయని అందు వలన ప్రతి ఒక్కరు ఎంతో మానసిక ఒత్తిడికి లోనై వుంటారని, ఇలాంటి స్పోర్ట్ వ లన అందరము ఆ ఒత్తిడి నుండి బయట పడవచ్చని తెలియజేసారు. అథ్లెటిక్స్, టెన్నిస్, బాడ్మింటన్, వాలీబాల్, కబడ్డీ, టగ్ అఫ్ వార్ తో పాటు పలు అంశాలలో క్రీడలు జరుగన న్నా యన్నారు. గెలుపోటములు ముఖ్యం కాదని, క్రీడల్లో పాల్గొని తమలోని ప్రతిభను ప్రదర్శించి క్రీడాస్ఫూర్తి తో గెలుపోటములను స్వీకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎల్.సుధాకర్, అడిషనల్ ఎస్పీ ఎస్ ఈ బి శ్రీలక్ష్మి, ఏ.ఆర్. అడిషనల్ ఎస్పీ జి.నాగేశ్వర రావు, ఎస్.బి. డీఎస్పీ శ్రీని వాస రెడ్డి, మూడు సబ్ డివిజన్ పోలీసు అధికారులు, జిల్లా నందు గల అందరూ డిఎస్పీలు, సర్కిల్ ఇన్స్పెక్టర్‌లు, ఎస్.ఐ.లు సిబ్బంది పాల్గొన్నారు.



క్రీడలను ప్రారంభిస్తున్న దృశ్యం

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖ సినీ నటి శ్రియ సరన్



తిరుమల, మేజర్‌న్యూస్:ప్రముఖ సినీ నటి శ్రియ సరన్ తిరు మల శ్రీవారిని దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం విఐపి విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా.ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.

## కత్తిమండ ప్రతాప్ జన్మదిన వేడుకలు



జన్మదిన వేడుకల్లో పాల్గొన్న పలువురు

**కార్వేటి నగరం, మేజర్ న్యూస్** :శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ ఛైర్మన్, ప్రభుత్వ గుర్రం జాషువా అవార్డు గ్రహీత, సినీ గేయ రచయిత, బోయి భీమన్న అవార్డు గ్రహీత డాక్టర్ కత్తిమండ ప్రతాప్ జన్మదిన వేడుకలు చిత్తూరులో జిల్లా కమిటీ ఆధ్వ ర్య ంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్య క్షులు కరణం గిరిబాబు, ప్రధాన కార్యదర్శి కంణం శివ ప్రసెద్, ఉపాధ్యక్షులు కరణం పురుషోత్తం, ప్రచార కార్యదర్శి కు మరేశన్, మహిళా కార్యదర్శి కరణం విమల, ఆర్గనైజింగ్ కార్యదర్శి వెంకటేష్, కార్యవర్గ సభ్యులు గణేష్, మాధురి, గోవి ందరాజులు పాల్గొన్నారు.

## అయోధ్య నుండి వచ్చిన వచ్చిన అక్షింతల పంపిణీ

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్ :** అయోధ్య నుండి వచ్చిన అక్షింతలను సి ఆర్ కండ్రిగ గ్రామంలో వెలసి ఉన్న లక్ష్మీనరసింహస్వామి భజన బృందం పంపిణీ చేశారు. చవట గుంట, సి ఆర్ కండ్రిగ గ్రామాల్లో భజన బృందం స్వామి వారిని ఊరేగిస్తూ ప్రతి ఇంటికి అక్షింతలను పంపిణీ చేశారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించారు.



అయోధ్య అక్షింతలు పంపిణీ చేస్తున్న భజన బృందం

# 1990-91 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




ప్రముఖులను సన్మానిస్తున్న దృశ్యం

వరదయ్యపాలెం, మేజర్ న్యూస్ : వరదయ్యపాలెం జడ్పీ హైస్కూల్ 1990-91 సంవత్సరానికి చెందిన 10 వ తరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం కార్య క్రమంను ఘనంగా నిర్వ హించారు. గోవర్ధనపురం పాఠశాల ఆవరణలో సరస్వతి పూజను నిర్వహించారు. అ మకు విద్యాబుద్దులు నేర్పిన ఉపాధ్యాయులు, హిందీ పండితులు పి మున స్వా మి ,ఆంగ్ల ఉపాధ్యాయులు రసూల్ సాహెబ్, డ్రాయింగ్ మాస్టర్ ఏవివి సత్యనారాయణ, డ్రిల్ మాస్టర్ మునీంద్రయ్య,గణిత ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం,సామాన్య శాస్త్రం ఉపాధ్యాయులు రమణారెడ్డిలకు వేద మంత్రాలత, పూర్ణ కుంభ స్వాగతం పలికి,తమ గురుభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా గురువులను ఘనంగా సత్కరించారు.గురువులు తమ విలువైన సందేశాలను, ఆశీస్సులను అందించారు. పర్యావరణం కాపాడుకోవాల్సిన ప్రతి ఒక్కరిపై ఉందని, ఆర్థికాభివృద్ధికి ఒకరికి ఒకరు తొడ్పాటు అందించుకుంటూ ఐక్యతతో ఉండాలి అని సూచించారు. తల్లిదండ్రులు,అత్త మామలు, కుటుంబ బంధాలు పట్ల ప్రేమానురాగాలు బలపడేవిధంగా నడచుకుని సమాజానికి మార్గదర్శకులు కావాలని హితవుపలికారు.ఈ సందర్భంలో పూర్వ విద్యార్థులు తమ చిన్న నాటి జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకున్నారు. నాగప్రసాద్, సల్లా వీరభద్రయ్య, మురుగయ్య,రాకేష్, గణేష్, శారద, జయసుధ, అరుణ,70 మందికి పైగా పూర్వవిధ్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం



చౌడేపల్లి, మేజర్ న్యూస్: చౌడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1987 88 విద్యా సంవత్సరం పూర్వ విద్యార్థులు పాఠశాల ఆవరణలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. కుప్పం పిసిఎస్ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో రోగుల వివిధ రకాల వ్యాధులకు పరీక్షలు జరిపి ఉచితంగా మందులను అందజేశారు. అవసరమైన వారికి ఉచిత శస్త్ర చికిత్సలకు సిఫారసు చేశారు. శిబిరానికి వచ్చిన వారికి అన్నదాన సేవను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రాజేష్, అశోక్, రాజేంద్ర, గంగాధర, అరుణ, శారద భాయ్, మధుమతి లక్ష్మీ పాల్గొన్నారు.

## టీడీపీ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం



చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మృతిచెందిన టిడిపి కార్యకర్త కుటుంబానికి జిజేఎం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గురజాల జగన్ మోహన్ యాభై వేల రూపాయలు ఆర్థిక సా యం అందించారు. చిత్తూరు నగరంలోని స్థానిక 10వ డివిజన్‌కు చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త రవి గత కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను ఆదివారం జిజేఎం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గురజాల జగన్ మోహన్ పరా మర్శించి ఆయన సోదరి దేవికమ్మకు తెలుగుదేశంపార్టీ తరపున యాభై వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందిం చారు. ఈ సందర్భంగా జిజేయం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా సాయం అందేవిదంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు శేషాద్రి నాయుడు, ఆనంద్, మదన్‌తో పాటు స్థానిక తెలుగుదేశంపార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మోనాశ్రీ ట్యుటోరియల్స్ విద్యార్థినికి బంగారు పతకం



శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్: జాతీయ స్థాయిలో ఇటీవల నిర్వహించిన సైన్సు ఒలింపియాడ్ పరీక్షలల్లో శ్రీకాళహస్తి పట్టణం బీపీ అగ్రహారం త్యాగరాజవీధిలో గల మోనాశ్రీ ట్యుటోరియల్స్ విద్యార్థిని ధనుష్కకు బంగారు పతకం లభించింది. జాతీయ స్థాయిలో నిర్వహించిన ఈ పరీక్షల్లో ధనుష్క తొమ్మిదవ తరగతి విభాగంలో మొదటి ర్యాంకు సాధించింది. బంగారు పతకం సాధించిన ధనుష్కను పలువురు అభినందించారు. మోనాశ్రీ ట్యుటోరియల్స్ నిర్వాహకురాలు వినుకొండ మాధురి కృషి ఫలితంగానే తనకు మొదటి ర్యాంకు వచ్చిందని ధనుష్క ఈ సందర్భంగా తెలిపింది. మోనాశ్రీ ట్యుటోరియల్స్ ట్యుటోరియల్స్ లో క్రమశిక్షణతో కూడిన ఉత్తమ విద్య బోధించడం వలనే ఇక్కడ చదివే విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తున్నారని తల్లిదండ్రులు చెబుతున్నారు. మోనాశ్రీ ట్యుటోరియల్స్ నిర్వాహకురాలు వినుకొండ మాధురి అంకితభావాన్ని తల్లిదండ్రులు, విద్యార్థులు కొనియాడుతున్నారు. ఈ సందర్భంగా వినుకొండ మాధురి మాట్లాడుతూ తమ టూటోరియల్ నందు అర్హత కలిగిన అధ్యాపక బృందం విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే తమ లక్ష్యమని భవిష్యత్తులో మరిన్ని ఉత్తమ ర్యాంకులు సాధించడానికి కృషి చేస్తామన్నారు. ఇందుకు విద్యార్థులు, వారి తల్లిదండ్రుల సహకారం కావాలని మాధురి కోరారు.

## అలిపిరి గోశాల వద్ద అన్నదానం

తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్: అయోధ్య రామ మందిరం నిర్మాణం ప్రాణ ప్రతిష్ఠ సోమవారం అలిపిరి శ్రీవారి పాదాల వద్ద గోశాలలో భక్తులకు అన్నదానం నిర్వహించనున్నట్లు గోవింద భజన మండలి కమిటీ సభ్యులు జగన్నాథం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోశాల వద్ద సుందరకాండ పారాయణం, హనుమాన్ చాలిస్ తో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదాలు వితరణ చేస్తామన్నారు. ఈ కార్యక్రమానికి నగర ప్రజలందరూ హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# భాగపరిష్కారం చేసుకున్నాం

# నీరు ఇవ్వకుండా అడ్డుపడుతున్నారు

**- న్యాయం చేయండని యన్.యస్.పి.పి.యస్‌ని వేడుకోలు**



చౌడేపల్లి, మేజర్ న్యూస్: మండలంలోని ఆమినిగుంట కు చెందిన గురికాని మునిరాజ తన సమస్యపై న్యాయ సేవా ప్రజా పరిరక్షణ సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి ఉత్తరాది హరి ప్రసాద్‌ను కలసి వినతి పత్రం ఇచ్చారు. అందులో గల సారాంశం ఏమిటంటే మా తండ్రి గురికాని ఓబులప్ప మరణానంతరం మా అన్నదమ్ములు అందరూ కలిసి మా తండ్రి పేరు పైన గల భూమి సర్వే నెంబర్ 721/2 నందుగల 5.15 సెంట్ల భూమిని మా తల్లి గంగులమ్మ పేరున గల సర్వేనెంబర్ 775/1బి నందుగల 2.70 సెంట్ల భూమిని ,అలాగే మూడు బోరుబావులను నీటి వినియోగం ఐదు సమభాగాలుగా 24-05-2012వ సంవత్సరం లో పెద్దమనుషుల సమక్షం లో పెట్టుకున్నాం. అప్పటి నుండి ఎవరి భాగము వారు చేసుకుంటూ జీవనము సాగిస్తున్నాం. ఐతే ఈ మధ్య నాకు బోరు బావిలో భాగం లేదని ,నా భూమికి వెళ్ళడానికి దారిలేదని,నా భూమిలోకి వెళ్తున్న పైపులను మా అన్నగారైన శ్రీనివాసులు నరికి వేశాడు. అప్పటి నుండి నేను వేసిన జొన్నపంటకు నీళ్ళులేక మొక్కజొన్న పంట ఎండిపోయినది.ఎన్ని సార్లు పెద్దమనుషుల ద్వారా చెప్పినను ఏమాత్రము పట్టించుకోకుండా పెడవచెవిన పెడుచున్నారు. కావున ఈ సమస్య పై తగు చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయగలరని గురికాని మునిరాజ అన్నారు. ఈ విషయం పైన ఉత్తరాది హరిప్రసాద్ మాట్లాడుతూ అన్నదమ్ముల భాగపరిష్కారం లో అందరికి సమాన వాటాలుండాలని, ఇందులో ఎవరూ అతీతులు కారని,ఎవరైనా ఇబ్బందులు పెడితే అటువంటి వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకొనే విధముగా ముందుకు సాగుతామని ఆయన అన్నారు.

## వైసీపీ నుంచి టీడీపీలోకి



శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్: శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం వైసీపీ నుంచి టీడీపీలో చేరిన కిషోర్ రెడ్డి స్వంత గ్రామం పుత్తూరు నుంచి మార్కెట్ యార్డ్ డైరెక్ట్, మండల వైస్ ప్రెసిడెంట్ సుబ్రహ్మణ్యం యాదవ్ 200 మంది తెలుగుదేశం పార్టీలో చేరారు, వారిని సాధారంగా పార్టీలోకి సుధీర్ రెడ్డి ఆహ్వానించారు. భారీగా బైక్ ర్యాలీతో సుధీర్ రెడ్డికి స్వాగతం పలికిన యువత యువకులు, ఏర్పేడు మండలం, ఎండి పుత్తూరు గ్రామంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బొజ్జల సుధీర్ రెడ్డి ఇంటింటి తిరిగి తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇచ్చి గోపాలన్న పాలన తీసుకు రావాలని కోరారు. విజయోత్సవ కార్యక్రమంలా జరిపిన ప్రజలు, ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకుని వారి బాధలు తీరుస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీలో చేరిన వారు సురేష్ ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మండల వైస్ ప్రెసిడెంట్ సుబ్రహ్మణ్యం యాదవ్, మెహన్ లాల్ యాదవ్, సాయి యాదవ్, అశోక్, వంశీ, మహేష్, విజయ్, సతీష్, వినయ్, సుధీర్, చైతు, మురళి, శశి, రోహిత్, వాసు, శరత్ కుమార్, ప్రతాప్, ముని తేజ 60 కుటుంబాలు ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## యాచకులకు అన్నదానం



రేణిగుంట, మేజర్ న్యూస్: యాచకులకు పాద చారులకు ఆహార పట్లాలను అందించిన డాక్టర్ షేక్ ఫరీద్ సేవ పురస్కార అవార్డు గ్రహీత షేక్ హసీనా భాను మనవడు షేక్ అబ్దుల్ రజాక్. ఆదివారం లక్ష్మి నరసింహ స్వామి చెంచు లక్ష్మీదేవి అమ్మవారి దేవాలయం దర్శించుకున్న అనంతరం స్థానికంగా ఉన్న అభాగ్యులకు నిరాశ్రయులకు పాదాచార్యులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అలాగే చలికి, అలమటిస్తున్నటువంటి వృద్ధులకు ,దుప్పట్లను ,పంచిపెట్టారు. ఈ సంధ్భంగా డాక్టర్ షేక్ ఫరీద్ బాబా మాట్లాడుతూ కుల,మత భేదాలకు విభిన్నంగా తాను వివాహం చేసుకున్నానని దాదాపుగా 20 సంవత్సరాల నుండి చేస్తున్నటువంటి సేవలలో ఎప్పుడు కూడా కులము, మతము, జాతి, అనే భేదాలను రానివ్వలేదని ఆకలితో ఉన్నవారికి ఆపదలో, ఉన్న వారిని ఆదుకోవాలని ఒక గొప్ప సంకల్పంతోనే ఇన్నేళ్లగా సేవలందిస్తున్నానని అదే ఆలోచనతో చిన్న వయసు నుండి దేశం పట్ల, కన్నతండ్రుల పట్ల, పెద్దలపట్ల, అంకితభావంతో నడవాలన్న సంకల్పంతో తన ముని మనవడు షేక్ అబ్దుల్ రజాక్, చేతుల మీదుగా గత కొన్ని నెలలుగా సేవలందిస్తున్నానని దీనివల్ల చిన్న వయసు నుండి ప్రేమ, జాలి, దయ, కరుణ, అన్ని సమకూరుతాయన్న ఆలోచనతో ముందుకు పోతున్నానన్నారు. ఎంతో మహిమగల లక్ష్మీ నరసింహ స్వామి, చెంచులక్ష్మి అమ్మవారు, అనుగ్రహం పొందడం భాగ్యంగా భావిస్తున్నామని దైవానుగ్రహం వల్లనే తాను ఇంతటి సేవలు చేయగలుగుతున్నానని మరీ మరీ తెలియజేశారు.



## యువతకు చేయూతనిస్తాం-డాక్టర్ థామస్

వెదురుకుప్పం, మేజర్ న్యూస్: రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే యువతకు చేయూతనిచ్చి నిరు ద్యోగ సమస్య లేకుండా చూడను న్నట్లు గంగాధర నెల్లూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ వి ఎం థామస్ భరోసా ఇచ్చారు. ఆదివారం వెదురుకుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో క్రికెట్ విజేతలకు బహుమతులను అందజేసి మాట్లాడారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తాండవిస్తోందని, సమస్యను వైసిపి ప్రభుత్వం తీర్చలేకపోతుందని, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే మెగా డిఎస్సి ని ప్రవేశపెట్టి నిరుద్యోగ సమస్యను తీర్చనున్నట్లు పేర్కొన్నారు. తాను స్వార్థం లేని వ్యక్తిని, ప్రజలకు సేవ చేయాలని రాజకీయాల్లోకి రావడం జరిగిందని, యువత తనను ఆదరించి గంగాధర నెల్లూరులో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి గంగాధర నెల్లూరు నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి ఏమీ లేదని, రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉన్నాయని విమర్శించారు. డిప్యూటీ సీఎం రిటైర్డ్ అయిన వ్యక్తి అని అతని గురించి మాట్లాడవలసిన అవసరం లేదన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నా రా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేయాలని, తనను గంగాధర్ నెల్లూరు ఎమ్మెల్యేగా గెలిపించాలని యువతను కోరారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ గురుసాల కిషన్ చంద్, క్లస్టర్ ఇంచార్జ్ మోహన్ మురళి, తెలుగుదేశం పార్టీ నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## బొజ్జల రిషిత రెడ్డికి ఘన స్వాగతం



శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్: శ్రీకాళహస్తి పట్టణం 1వవార్డు వియం పల్లి, జైహింద్ పురంలో పట్టణ అధ్యక్షులు విజయ్‌కుమార్, క్లస్టర్ ఇంచార్జి మిన్నల్ రవి, యూనిట్ ఇంచార్జి కూలి సన్నీ డియోల్, పసల 5దిలీప్, వెంకయ్య బాబు, తేజ,సాయి చరణ్ ఆధ్వర్యంలో ఇంటింటికి మీ బొజ్జల కార్య క్రమంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వ హించారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని, బొజ్జల సుధీర్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని, ప్రతి ఇంటికి వెళ్లి అభ్యర్థించారు. బొజ్జల సుధీర్ రెడ్డి కుటుం బ సభ్యులు ఇంటింటి ప్రచారానికి శ్రీకా ళహస్తి 1వ వార్డు ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్దకన్నలి గ్రామంలో మిస్టర్ చాయ్ టీ




తొట్టంబేడు, మేజర్ న్యూస్: తొట్టం బేడు మండలం పెద్ద కన్నలి వద్ద మిస్టర్ చాయ్ షాపును ఎంపీపీ ఉన్నం నిర్మల, ఉన్నం వాసుదేవ నాయుడు, కలవగుంట భరత్ రెడ్డి ప్రారంభించడం జరిగింది. షాపు యజమాని నాగరాజును అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. టీ, కాఫీ, మిల్క్ షేక్ లు చాలా బాగున్నాయని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మోహన్,రవి,వెంకటేష్, దయ, రాము, గోపాల్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీలో పలువురు చేరిక..

తిరుపతి, మేజర్ న్యూస్ : జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలు వచ్చి తిరుపతి నియోజకవర్గంలో పలువురు జనసేన పార్టీలో చేరారు. ఆదివారం ఆ పార్టీ ఉపాధ్యక్షురాలు మలిశెట్టి లక్ష్మీ ఆధ్వర్యంలో తిమ్మినాయుడుపాలెంలో సుమారు 100 మంది యువకులు జనసేన పార్టీలో చేరారు. వారందరికీ జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి కిరణ్ రాయల్ నగర అధ్యక్షులు రాజారెడ్డి లు పార్టీ కండువాలు వేసిపార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సుభాషిని వంశీకృష్ణ రాజేష్ యాదవ్ నరేష్ ప్రసాద్ బాలాజీ మదన్మోహన్ పాల్గొన్నారు.



## వరదయ్యపాలెంలో టీడీపీ జయహెూ బీసీ

వరదయ్యపాలెం, మేజర్ న్యూస్: వరదయ్యపాలెం మాజీ సర్పంచ్ పన్నెం బాలసుందరం ఇంటి వద్ద జయహెూ బీసీ కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్ర మంలో మాజీ టీడీపీ ఎమ్మెల్యే హేమలత, టీడీపీ ఇంచార్జి డాక్టర్ హెలెన్, మాజీ తుడా చైర్మన్ నరసింహ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలు పడుతున్న బాధలు, వాటిని పరిష్కరించడంలో ప్రభుత్వం విఫల మైందని తెలిపారు. రాష్ట్రంలో బీసీలపై జరిగిన దాడులను వివరించారు. బీసీలకు కుల కార్పొ రేషన్‌లు ఏర్పాటు చేసి,ఆ కార్పొరేషన్ కు నిధులు ఎంతెంత మంజూరు చేశారో మనకు బాగా తెలుసని చెప్పారు. పెద్ద పెద్ద బోర్డులు వేసుకుని కార్లకు తగిలించుకోవడానికి తప్ప, కార్పొరేషన్‌ల వలన ఏమి ఒరి గిందన్నారు. చేతి వృత్తుల వారిని ఆదుకో వడలో టీడీపీ ఎప్పుడు ముందుగా ఉంటుందన్నారు. ఇలాంటి సమస్య లన్నీ పరిష్కారం కావాలి అంటే,బీసీలు అభివృద్ధి చెందాలంటే తప్ప కుండా టీడీ పీని గెలిపించుకోవాల్సిన అవసరముందని నొక్కి వక్కానించారు. కొత్తగా తీసుకు వచ్చిన భూ హక్కు చట్టాన్ని తీసు కురావడం పట్ల రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు వ్యక్తం చేస్తున్నారని, భూ హక్కు చట్టాన్ని రద్దు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులతో పాటు ముఖ్య నియోజక వర్గ స్థాయి నాయకులు పాల్గొన్నారు.



## జనసేన పార్టీకి సహకారం అందించండి

**- జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీకాళహస్తి కోట వినుత చంద్రబాబు**

శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ : శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం చింతల పాలెం పంచాయతీలో జన సేన పార్టీ ఇంటింటికీ ప్ర చార కార్యక్రమం నియోజ కవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి వినుత కోటా నిర్వహించారు, గ్రామ స్థులు వినుత కోటాకి బాణ సంచా, మంగళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. పంచాయతీలో ప్రచారం నిర్వహించి ఉమ్మడి మినీ మానిఫెస్టోను ప్రజ లకు వివరించడం జరిగింది. రాష్టానికి పవన్ కళ్యాణ్ నాయ కత్వం అవశ్యకతను వివరించడం జరిగింది. ప్రజలకు ఈ వైసీపీ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మదుసుధన్‌రెడ్డి చేస్తున్న అవినీతి, అక్రమాలను, దోపిడీలను వివరించడం జరిగింది. రానున్న ఎన్నికలల్లో జనసేన – టీడీపీ ఉమ్మడి ప్రభుత్వంను ఆశీర్వదించాలని, తద్వారా రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని కోరడం జరిగింది. గ్రామంలో త్రాగు నీరు సమస్య, స్ట్రీట్ లైట్లు లేవు, విద్యుత్ లైన్లు ఇళ్ళు పై ఇబ్బందికరంగా ఉన్నాయ్, డ్రైనేజ్ కాలువలు లేవు, లాంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నట్టు ప్రజలు తెలిపారు. ప్రభుత్వం వచ్చిన 6 నెలల్లో సమస్యలు పరిష్కరిస్తామని వినుత ప్రజలకి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండల అధ్యక్షులు కిరణ్ కుమార్, నాయకులు వెంకటరమణ యాదవ్, జనార్ధన్, గురు ప్రసాద్, పేట చంద్ర శేఖర్, కావలి శివకుమార్, దండి రాఘవయ్య, పట్టణ అధ్యక్షుడు తోట గణేష్, రవి కుమార్ రెడ్డి, జ్యోతి రామ్, పేట చిరంజీవి, శారద, లక్ష్మి, కవిత, హేమం త్ గౌడ్, చిన్న మునయ్య, రాజేష్, సురేష్, ఉదయ్, జనసైనికులు దినేష్, బన్నీ, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



జనసేన పార్టీ ప్రచారంలో ఆ పార్టీ నేతలు

## మాజీ ఎమ్మెల్సీకి సన్మానం

చిత్తూరుసిటీ, మేజర్‌న్యూస్: చిత్తూరు మాజీ ఎమ్మెల్సీ దొరబాబు 72వ జన్మది నాన్ని పురస్కరించుకొని ఆ యన కార్యాలయంలో ఆది వారం ఆయనకు గజమాల వేసి సన్మానం చేసి కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, చిత్తూరు పార్లమెంట్ క్రిస్టియన్ అధ్యక్షులు మేషక్, యాదమరి మండల మహిళా అధ్యక్షురాలు చిత్ర, చిత్తూరు మండల వాణిజ్య విభాగం అధ్యక్షుడు గిరి, చిత్తూరు పార్లమెంట్ మహిళా నాయకురాలు అను తదితరులు పాల్గొన్నారు.



టీడీపీ మాజీ ఎమ్మెల్సీని సన్మానించిన నాయకులు

## నియోజకవర్గ టీడీపీ మైనారిటీ విభాగం అధ్యక్షుడు వైసీపీలో చేరిక

**- పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే చెవిరెడ్డి**
**- చెవిరెడ్డి మోహిత్ రెడ్డి విజయానికి కష్టపడి పనిచేస్తానన్న ఆర్ఎస్ మస్తాన్**

చంద్రగిరి, మేజర్ న్యూస్: తెలుగుదేశంపార్టీ ఆవిర్భావం (1983) నుంచి పార్టీ కార్యకర్తగా పని చేస్తూ ప్రస్తుతం చంద్రగిరి నియోజక వర్గ టీడీపీ మైనారిటీ విభాగం అధ్యక్షుడుగా వున్న ఆర్ ఎస్ మస్తాన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆది నుంచి తెలుగు దేశం పార్టీకి వీరాభిమానిగా ఉంటూ ఆ పార్టీకి సేవలు అందించిన ఆర్ ఎస్ మస్తాన్ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందించే సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే చెవిరెడ్డి కులం, మతం, పార్టీ, ప్రాంతం అన్న తేడాలేకుండా అభివృద్ధి పనులు చేయడం పట్ల ఆకర్షితులై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వివరించిన మస్తాన్ వచ్చే ఎన్నికల్లో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి విజయానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. కరుడు కట్టిన టీడీపీ అభిమాని ఆర్ ఎస్ మస్తాన్ వైసీపీలోకి రావడం పట్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు చేగు ప్రశాంత్ గుప్తా, చంద్రగిరి మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ చేగు గోవర్ధన్ గుప్తా, సర్పంచ్ భర్త రామ్మూర్తి, చంద్రగిరి మండలం వైసీపీ నేతలు మస్తాన్, బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, ప్రవీణ్‌లు అభినందించారు.



## ముగిసిన మండల స్థాయి క్రీడలు

పెద్దపంజాణి, మేజర్‌న్యూస్: ఆడదాం ఆంధ్ర కార్యక్రమం లో మండల స్థాయిలో నిర్వహించిన క్రీడలు ముగిశాయి. ఇదివరకు జరిగిన బ్యాడ్మింటన్, కబడ్డీ పురుషుల విభాగంలో కోగిలేరు, వాలీబాల్ పోటీల్లో చలమంగళం, కబడ్డీ మహిళల విభాగంలో నాగిరెడ్డిపల్లె మండల స్థాయి లో గెలుపొంది నియోజకవర్గ స్థాయికి వెళ్ళాయి. అలాగే పురుషుల విభాగం పోటీలు శుక్రవారం పెద్దపంజాణి, రాయలపేట, చలమంగళం, రాజుపల్లి వేదికలుగా నిర వ్వహించారు. ఈ క్రికెట్ పోటీలలో రాయలపేట, చామ నేరు, అమ్మరాజుపల్లి, శంకర్రాయలపేట గెలుపొందగా రాయలపేట వేదికగా జరిగిన ఫైనల్ క్రికెట్ మ్యాచ్లో శంకర్రాయలపేట గెలుపొందగా జట్టును పెద్దపంజాణి మండలం తరఫున నియోజకవర్గస్థాయికి పంపనున్నట్లు ఎంపిడిఓ అబ్దుల్ రహీమ్ తెలిపారు. ఈ పోటీలలో ఈవోపీఆర్డీ శారదాదేవి, జిల్లా కార్యదర్శి తమ్మిరెడ్డి, నాయకులు రమేష్ బాబు, శంకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసులు, గణపతి, సుబ్రహ్మణ్యం, పీడీలు అన్నాదొరై, ఉదయ్ కుమార్, షఫీ పాల్గొన్నారు.

**రాష్ట్ర ఆదాయం కన్నా..**

# జగన్ ఆదాయమే పెరిగింది

**– తిరుపతి పార్లమెంటు టిడిపి అధ్యక్షులు నరసింహ యాదవ్**

తిరుపతి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ఆర్థిక పురోగతి లేకపోయినా జగన్ ఆదాయం మాత్రం విపరీతంగా పెరిగిందని టిడిపి తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్ అన్నారు. ఆదివారం తిరు పతి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురిచేసింది వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అన్నారు. రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు పెంచబోనని చెప్పిన జగన్ ఇప్ప టివరకు 9 పర్యాయాలు విద్యుత్ చార్జీలు పెంచి సామాన్య మధ్య తరగతి ప్రజల నడ్డి విరిచార న్నారు. దసలవారుగా మద్యపాన నిషేధం అని చెప్పి నాసిరకం మద్యాన్ని మార్కెట్లోకి తీసుకొచ్చి ప్రజల ప్రాణాలను బలికుంటున్నారన్నారు. ప్రజల కు దీర్ఘకాలిక సంక్షేమం అందించడంలో తెలుగు దేశం పార్టీ ముందుంటుందని, ప్రజలకు అవసర మైన పంట కాలువలు, రోడ్డు మార్గాలను వేసా మన్నారు. అయితే నేడు రైతు పంట కాలువల్లో రైతుల కన్నీళ్లు పారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలను అణగదొక్కే ప్రయత్నంలో వారిపై అక్రమ కేసులు, దాడులు చేయించి పైశా చిక ఆనందాన్ని పొందుతున్నారని, టిడిపి అధికారం లోకి వస్తే బీసీలకు ప్రత్యేక యాక్టివ్ తీసుకురా నున్నామన్నారు. చంద్రబాబు విడుదల చేసిన మినీ మేనిఫెస్టోను మీడియాకు వివరించారు. జగన్మో హన్ రెడ్డిని ఆయన సొంత ఎమ్మెల్యేల నమ్మడం లేదని ప్రజాభిమానంతో అధికారం చేపట్టాలని దొంగఓట్లు కాదని హితవు పలికారు. ఈ కార్యక్ర మంలో కాపు కార్పొరేషన్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ ఊకా విజయ్ కుమార్, కార్పొరేటర్ ఆర్‌సి ముని కృష్ణ, బుల్లెట్ రమణ, జగన్నాథం, మునికృష్ణ, సుబ్బు యాదవ్, మనోహర ఆచారి పాల్గొన్నారు.




## ఉరకలేసిన ఉత్సాహం

## పరుగులు తీసిన కోడె గిత్తలు

**- అన్నదానాన్ని ప్రారంభించిన కిషన్ చంద్**

వెదురుకుప్పం, మేజర్‌న్యూస్: మండలంలోని మాంబేడులో ఆదివారం జరిగిన జల్లికట్టు హెూ హెూ రెత్తించింది. జల్లికట్టులో ముందుగా గ్రామదే వతకు గ్రామ ప్రజలు మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం కోడెగిత్తలను అలంకరించారు. కోడె గిత్తల కొమ్ములకు అందమైన చెక్క పలకలను కట్టారు. పెద్ద పెద్ద డప్పుల శబ్దాలతో అల్లి నుండి కోడెగిత్తలను జనంపైకి వదిలారు. పట్టీలు దక్కించు కోవడానికి యువకులు కుస్తీలు పడ్డారు. కోడెగి త్తలను నిలువరించడానికి యువకులు శ్రమ పడ్డారు. కొన్ని కోడెగిత్తలు యువకుల చేతికి చిక్క కుండా పరుగులు తీసాయి. జల్లికట్టును వీక్షించడా నికి వేలాదిమంది ప్రజలు మాంబేడు గ్రామానికి తరలివచ్చారు. జల్లికట్టును వీక్షించడానికి వచ్చిన జన సమూహానికి ఎన్నారై కోఆర్డినేటర్ కిషన్ చంద్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యని ర్వాహకులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.







## జీడి నెల్లూరులో టిడిపిని గెలిపించాలి

**–డాక్టర్ థామస్**

వెదురుకుప్పం, మేజర్ న్యూస్: గంగాధర నెల్లూరు నియోజక వర్గంలో తెలుగు దేశంపార్టీని అఖండ మెజా ర్టీతో గెలిపించాలని గంగా ధర నెల్లూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ డాక్టర్ వీఎం థామస్ కోరారు. ఆది వారం మండలంలోని పల్లాలు పంచాయతీలు బాబు షూరిటీ భవి ష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజలు వైసిపి ప్రభుత్వంపై విరక్తి చెందారని, గ్రామాల్లో మౌలిక వసతులు సైతం కల్పించలేని స్థాయిలో ప్రభుత్వం ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం రానున్నట్లు ఆయన చెప్పారు. అనంతరం కొంతమంది యువకులు తెలుగుదేశం పార్టీలోకి చేరడంతో వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇంటింటికీ వెళ్లి తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోను కరపత్రాలు రూపంలో ప్రజలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ గురుసాల కిషన్‌చంద్, క్లస్టర్ ఇంచార్జ్ మోహన్‌మురళి, తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకటరమణారెడ్డి, రాజశేఖర్ వర్మ తదితరులు పాల్గొన్నారు.



యువకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న థామస్

## భక్తులతో కిటకిటలాడిన బోయకొండ

చౌడేపల్లి, మేజర్‌న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండపై ఆదివారం భక్తుల రద్దీ అధికమైనది. నేటి ఉదయాన్నే ఆలయ అర్చకులు వేదపండితుల ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష పూజ లు నిర్వహిం చారు. మన రాష్ట్రం తో పాటు తమిళనాడు,కర్ణాటక నుంచి విశేష సంఖ్యలో భకులు తరలిరావడం తో ఆలయం భక్తసంద్రమైనది.ఉదయం నుండి సాయంత్రం వరకు అమ్మవారి క్యూలైన్‌లు అన్నీ యాత్రికులతో నిండిపోయాయి. వచ్చిన భక్తులకు ఆలయ చైర్మన్ నాగరాజ రెడ్డి, ఈ.ఓ చంద్రమౌళి పర్యవేక్షణ లో సేవలందించారు.



## సీసీ రోడ్ నిర్మాణం పరిశీలన

కార్వేటినగరం, మేజర్ న్యూస్: కార్వేటినగరం మేజర్ పంచా యతీ సహకార సంఘం కార్యా లయం సమీపంలో నిర్మి స్తున్న సిమెంట్ రోడ్ ఎంపీపీ లతా బాలాజీ పరిశీ లించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడు తూ మండల గ్రాంట్ నిధులతో నిర్మాణం నిర్మాణాన్ని త్వరగా నాణ్యతతో నిర్మించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధనంజయవర్మ, ఉప సర్పంచ్ శాంతి శేషాద్రి, ఈవో మణి గ్రామస్తులు పాల్గొన్నారు.





ఆలయాలు శుద్ధి కార్యక్రమంలో బిజెపి నేతలు

## శ్రీకాళహస్తిలో అన్ని దేవాలయాల్లో శుద్ధి

**- బిజెపి నేత కోలా ఆనంద్**

శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురం ధేశ్వరి సూచనలుతో రాష్ట్ర కార్యదర్శి, శ్రీకాళహస్తి అసెంబ్లీ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్ నేతృత్వంలో బీజేపీ కార్యకర్త లతో శ్రీకాళహస్తి పట్టణంలో సన్నిధి వీధి శ్రీరామలయం గుడి యొక్క పరిసరాలను శుభ్రం చేసి, సమీపంలో గల శ్రీ వీరాంజనేయ స్వామి ఎత్తయిన విగ్రహమూర్తిని శుద్ధి చేసిన, పూలమాలతో అలంకరించి అనంతరం కోలా ఆనంద్ కుమార్ ఉత్సవమూర్తులకు ఘనంగా పూజలు నిర్వహించారు. రేణిగుంట మండలంలోని గుత్తివారి పల్లి నందు గల వీరాంజనేయ స్వామి దేవస్థానం నందు ఆలయ శుభ్రత చేసి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ కుమార్ మాట్లాడుతూ అయోధ్య రామ మందిరం ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ పిలుపు మేరకు స్వచ్ఛ తీర్థ్ కార్యక్రమాన్ని మకర సంక్రాంతి రోజు నుంచి 22వ తేదీ వరకు దేశంలోని అన్ని దేవాలయాల్లో పరిశుభ్రత, శుద్ధి కార్యక్రమాలను నిర్వహించి 22న ఒక దీపావళి పండగగా ప్రతి ఇంటిలోనూ, ప్రతి దేవాలయాల్లో ప్రమిదలతో ఐదు దీపాలు వెలిగించి శ్రీ రామ నామ జపం చేయాలని నరేంద్ర మోదీ పిలువుగా కోలా ఆనంద్ కుమార్ శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్, జిల్లా సెక్రటరీ, అసెంబ్లీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, రాష్ట్ర ఓబీసీమోర్చా సభ్యులు ఎస్వీ రమణ, పట్టణ అధ్యక్షులు గరికపాటి రమేష బాబు, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, పట్టణ ప్రధాన కార్యదర్శి కోనేటి అయ్యప్ప, పూజారి ప్రేమ్ కుమార్ రెడ్డి, మోదుగుల నాగరాజు, వెంకటరమణ యాదవ్, కంఢ్రిగ యతీంద్ర రెడ్డి, మార్థాల రమేష్, తండ్ల Q వెంకట ముని రెడ్డి, ఓబీసీమోర్చా జిల్లా సెక్రటరీ పెద్దపాలెం రవి అచ్చారి, కన్నా వెంకటేశ్వర్లు, బీజేపీ సీనియర్ నేతలు జి.వి. ఆమర్నాథ్, పగడాల ప్రతాప్, ఇమ్మిడిశెట్టి మోహన్, యువ మోర్చా నేతలు తానికొండ్ల భరత్ నాయుడు, సజ్జ హరీష్, కటికం చంద్, తిరువీధుల రాజా నరసింహన్, శివనాథ పాలెం కుమార్, కోలా మురళి, కుమార్ సింహ్ పాల్గొన్నారు.

## తొండవాడ అభివృద్ధి కట్టుబడి ఉన్నాం

**మల్లం చంద్రమౌళిరెడ్డి -సిమెంట్ రోడ్డు నిర్మాణం పరీశీలన**



చంద్రగిరి, మేజర్న్యూస్: తొండవాడ పంచాయతీ అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని సింగల్ విండో అధ్యక్షుడు మల్లం చంద్రమౌళి రెడ్డి అన్నారు. తండవాడ సమీపంలోని తులా నిధులతో నిర్మిస్తున్న సిసి రోడ్డును ఆయన ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తున్న చంద్రగిరి శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, కూడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి నియోజకవర్గ ప్రజలు ఎప్పుడు రుణపడి ఉంటామన్నారు. గతంలో ఎంతోమంది చంద్రగిరి నియోజకవర్గ శాసన సభ్యులుగా పనిచేశారని, అయితే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి శాసనసభ్యులుగా గెలుపొందిన తర్వాత తొండవాడ గ్రామం పంచాయితీలో మూడు కోట్ల రూపాయల పైచిలుకు ప్రభుత్వ నిధులతో అభివృద్ధి చేయడం సంతోషకరమన్నారు. అంతేకాకుండా చంద్రగిరి నియోజకవర్గంలో శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నిరంతరం ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని నియోజకవర్గ ప్రజలు ఎప్పుడు ఆయనకు రుణపడి ఉంటారని పేర్కొన్నారు. చంద్రగిరి మండలం తొండవాడ గ్రామపంచాయతిలోని ప్రతి గ్రామం వందశాతం అభివృద్ధి చెందేలా ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మోహిత్ రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని వెల్లడించారు. ఎంతోమంది ప్రజాప్రతినిధులు వచ్చిన చెవిరెడ్డికి సాటి రాలేదని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# జగన్ ప్రభుత్వం..దొంగఓట్ల మయం...

**- దొంగ ఓట్ల సూత్రధారులపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలి...**

**- తెలుగు యువత ఆధ్వర్యంలో నల్ల రిబ్బన్లతో గాంధీజీ విగ్రహం ముందు నిరసన..**





తిరుపతి, మేజర్ న్యూస్: జగన్ రెడ్డి దొరల ప్రభుత్వంలో దొంగ ఓట్ల మయం చేసేసారని తెలిపియుత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిమిని రవి నాయుడు ఆరోపించారు. తిరుపతి చంద్రగిరి నియోజకవర్గాలలో భారీగా దొంగ ఓటర్ల నమోదు నిరసిస్తూ ఆదివారం గాంధీజీ విగ్రహం ముందు తెలుగు యువత టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయుడు మాట్లాడుతూ ఎంతోమంది మహనీయుల త్యాగాలతో వచ్చిన స్వాతంత్రం నేడు దొంగ ఓట్ల మయంగా మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ రెడ్డి ప్రభుత్వంలో దొంగకోట్ల రాజ్యాంగ మార్చేశారని పేర్కొన్నారు. ఎర్ర చందనం స్మగ్లర్లు చిత్తూరు జిల్లాలో చేరి దొంగ ఓట్ల అడ్డాగా జిల్లా నే మార్చేశారని ఆరోపించారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, విజయానంద రెడ్డి ల నేతృత్వంలో దొంగ ఓట్ల నమోదు భారీగా జరిగిందని ఆరోపించారు. అసలు దొంగ ఓట్ల సూత్రధారులపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఏ పార్టీ అయినా అధికారంలో ఉన్నప్పటికీ దొంగ ఓటర్ల సూత్రధారులను వదిలిపెట్టే ప్రసక్తి లేదని రవి నాయుడు హెచ్చరించారు. దొంగ ఓటర్లకు కేరాఫ్గా తిరుపతి చంద్రగిరి నియోజకవర్గాలు కేంద్రాలుగా మారాయి అన్నారు. గత పార్లమెంటు ఉప ఎన్నికలలో దొంగ ఓట్లను వైసీపీ నేతలు నమోదు చేసుకున్నారని ఇప్పుడు కూడా సాధారణ ఎన్నికల్లో దొంగ ఓట్లతోనే గెలవాలని చూస్తున్నారని అందులో భాగంగానే ఏదేచ్ఛగా దొంగకోట్లు నమోదు చేసుకున్నారని ఆరోపించారు. ఇటీవల వివిధ రాజకీయ పార్టీలు దొంగ ఓట్ల నమోదుపై ఫిర్యాదు చేయడంతో కేంద్ర ఎన్నికల సంఘం స్పందించి పూర్తిస్థాయిలో విచారణకు దిగడం ఎంతో శుభ పరిణామం అన్నారు. ఇప్పటికే ఒక ఐఏఎస్ అధికారితో పాటు ఇద్దరు పోలీసు అధికారులు ముగ్గురు రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకున్నారని ఇదే గతి మిగతా అధికారులకు పట్టకుండా జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి డిప్యూటీ మేయర్ భూమన అభినయరెడ్డి ఆధ్వర్యంలోనే ఈ దొంగ ఓటర్ల నమోదు కార్యక్రమం తిరుపతిలో జరిగిందని ఆరోపించారు. ఒక చంద్రగిరి నియోజకవర్గంలోనే లక్ష ఓట్లకు పైగా దొంగ ఓట్లు నమోదు చేశారని ఇక తిరుపతిలో 32 వేలకు పైగా దొంగబుటలు నమోదు చేయించారని వాటిని ఆధారాలతో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. దొంగ ఓట్లపై పూర్తిస్థాయిలో విచారణ చేసి అనంతరం కొత్త ఓటర్ల జాబితాను విడుదల చేయాలని కోరారు. రాష్ట్రంలో దొంగ ఓటర్ల అసలు సూత్రధారి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని తెరవెనుకాల సజ్జల రామకృష్ణారెడ్డి ఉన్నారని పేర్కొన్నారు. అనంతరం తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ పి శ్రీనివాసులు మాట్లాడుతూ తిరుపతి నియోజకవర్గమంతా దొంగ ఓట్లతో నిండిపోయిందని ఏ బూతులు చూసినా 300 నుండి 400 ఓట్ల వరకు దొంగ ఓటర్లు ఉన్నాయని ఆరోపించారు. ముఖ్యంగా డబుల్ ఎంట్రీ ఓట్లతో పాటు మృతి చెందిన వారి ఓటర్లను తొలగించకుండా అధికారులు కాలక్షేపం చేస్తున్నారని పేర్కొన్నారు. గతంలో జిల్లా కలెక్టర్ తో పాటు ఎన్నికల అధికారులకుదొంగ ఓట్లపై ఫిర్యాదులు చేసినప్పటికీ పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. జిల్లా యంత్రాంగమంతా కరుణాకర్ రెడ్డికి తొత్తులుగా మారిపోయారని వాలంటీర్ వ్యవస్థ ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్ లో ఇన్వాల్వ్ అవుతున్నారని ఓటర్ల నమోదులో కూడా వాలంటీర్ల పాత్ర కీలకంగా ఉందని లేని ఇంట్లో ఓట్లు నమోదు చేస్తున్నారని ఆరోపించారు. అధికార పార్టీ నేతలు నగర పాలక సంస్థ కార్యాలయాన్ని కూడా వ్యక్తిగత కార్యాలయంగా మార్చేశారని పేర్కొన్నారు. ఇప్పటికైనా తిరుపతి చంద్రగిరి నియోజకవర్గాల్లో దొంగ ఓట్లపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి కొత్త ఓటర్ల జాబితాను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి పెరుమాళ్ మధుబాబు, టిఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు కొట్టే హేమంత్ రాయల్, తెలుగు యువత తిరుపతి నగర అధ్యక్షులు కరణం సందీప్, శ్రీనివాస్ యాదవ్, రఫీ, రంజిత్, శ్రీరాం బాబి, దిలీప్ రాయల్, గోపి, లోకేష్ రాయల్, నవీన్, జయకృష్ణ నాగరాజు యుగంధర్ సురేష్ పాల్గొన్నారు.

## చౌడేపల్లిలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ

చౌడేపల్లి, మేజర్ న్యూస్: పట్టణంలో అన్ని వీధుల్లోల్లోనూ శనివారం " బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ " కార్యక్రమాన్ని చేపట్టారు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో పుంగనూరు నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి (బాబు) చౌడేపల్లి పట్టణంలోని అన్ని వీధులలోనూ ఇంటింటికీ తిరిగి తెలుగుదేశం పార్టీ అధినేత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలు ప్రజా సంక్షేమ పథకాలు అభివృద్ధిని గురించి కరపత్రాలు అందిస్తూ ప్రతి ఇంటికి వెళ్లారు భావితరాలు భవిష్యత్తు బాగుండాలంటే రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు పట్టణం లో చల్లా బాబు పర్యటించారు ప్రతి వీధిలోనూ ఆయనకు మహిళలు ఎదురెళ్లి హారతి పల్లాలతో స్వాగతం పలికారు యువకులు బాణాసంచా పేల్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జి చిన్నా రాయల్ మండల అధ్యక్షుడు పురుషోత్తం తెలుగుదేశం పార్టీ నాయకులు లక్ష్మీపతి రాజు ఆవుల రామచంద్రయ్య పార్లమెంట్ నియోజకవర్గాల అధికార ప్రతినిధి వెంకటరమణ ప్రచార కార్యదర్శి ముని వెంకటప్ప మైనార్టీ అధ్యక్షుడు గని ,తెలుగు యువత పవన్, బోయకొండ సుబ్బు, పర్యటన సుబ్రహ్మణ్యం, హరి, ప్రభాకర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# రజకులను ఎస్సీ జాబితాలో చేర్చి ఆదుకోవాలి

**- రజక మహిళలకు రక్షణ చట్టంతో పాటు 50 సం దాటిన రజకులకు పెన్షన్ అమలు చేయాలి**

**- నేషనల్ ధోబి మహా సంఘం జాతీయ అధ్యక్షులు అన్నవరపు మల్లేశ్వరరావు డిమాండ్**





తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్: అనాదిగా కుల వృత్తి జీవనంగా బతుకులు వెల్లదీస్తూ అనగారిన పోతున్న రజక జాతిని ఎస్సీ జాబితాలో చేర్చి ఆదుకోవాలని, ఆ దిశగా రాజకీయ పార్టీలు నిర్ణయం ప్రకటించాలని నేషనల్ ధోబి మహాసంఘ్ జాతీయ అధ్యక్షులు అన్నవరపు నాగమల్లేశ్వరరావు డిమాండ్ చేశారు. రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేస్తూ తిరుపతి నుంచి విజయవాడకు ఆయన తలపెట్టిన పాదయాత్ర ఆదివారం శ్రీవారి పాదాల వద్దనుంచి ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా అలిపిరి పాదాల మండపం వద్ద ప్రత్యక పూజాలు చేసి కొబ్బరికాయలు కొట్టి గోవిందా మా మొర ఆలకించి సఫలీకృతం చేయాలని శ్రీవారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాలలో రజకులు ఎస్సీ జాబితాలో ఉన్నారని, 11 రాష్ట్రాల్లో ఓబీసీలుగా కొనసాగుతున్నారని తెలిపారు. దేశ వ్యాప్తంగా రజకులందరిని ఎస్సీ జాబితాలో చేర్చి వారి అభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఏళ్ల తరబడి రజకులను ఎస్సీలుగా గుర్తించాలని అనేక పోరాటాలు చేస్తున్నా పాలకులు పట్టించుకోలేదన్నారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో రజకుల స్థితిగతులను గుర్తించి ఎస్సీ జాబితాలో చేర్చడానికి పాదయాత్రను చేపట్టామన్నారు. ముఖ్య అతిథులుగా హాజరైన రజక కార్పొరేషన్ చైర్మన్ మీసాల రంగన్న, ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం కేశన శంకర రావు, కర్నాటక చిత్ర దుర్గ పీఠాధిపతి బసవ మాసు దేవ స్వామి పాదయాత్రను జెండా ఊపి ప్రారంభించారు. మీసాల రంగన్న మాట్లాడుతూ అన్ని రంగాల్లో వెనుకబడుతూ అసమానతలకు గురవుతున్న రజకులకు సముచిత స్థానంతో పాటు అన్ని రకాల రిజర్వేషన్లు, లబ్ధి పొందాలంటే ఎస్సీ జాబితాలో చేర్చాల్సిన అవసరం ఉందన్నారు. నాగమల్లేశ్వరరావు ఇందుకోసం తలపెట్టిన పాదయాత్రను తాను అభినందిస్తున్నానన్నారు. తనవంతుగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి రజకుల జాబితాలో చేర్చేందుకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. అనంతరం కేశన శంకర్రావు మాట్లాడుతూ రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలన్న డిమాండు సముచితమైనదన్నారు. రజక నేతల పాదయాత్రకు తమ సంపూర్ణ మద్దతు పలుకుతున్నానన్నారు. ఈ కార్యమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నేత కుమ్మర క్రాంతి కుమార్, జిల్లా నాగరాజు గౌడ్, రజక సంఘ నేతలు మల్లెమొగ్గల ఉమాపతి, సుధాకర్, దేవానంద్, దాము, యశోద, బాలయ్యతో పాటు పెద్ద సంఖ్యలో రజకులు పాల్గొన్నారు.

# యల్లంపల్లిలో ఏనుగులు విధ్వంసం



చంద్రగిరి, మేజర్‌న్యూస్ : చంద్రగిరి మండలం యల్లం పల్లిలో పంట పొలాలపై ఏనుగులు విధ్వంసం సృష్టిం చాయి. దీంతో పలువురు రైతులు పంటపొలాలు ధ్వ ంసమైయ్యాయి. వరి, అరటి, మామిడి చేట్లను ఏనుగుల గుంపు ధ్వసం చేశాయి. ప్రతి ఏడాది ఏనుగులు రంగంపేట, యల్లంపల్లి అటవీప్రాంతం సమీపంలో ఉన్న పంటపొలాలను ఏనుగులు ధ్వంసం చేస్తున్నాయి. ప్రతి సంవత్సరం మే నెల చివరివారం, జూన్ మొదట వారంలో ఏనుగులు రావడం ఆనవాయితీ. కాని ప్రస్తుతం జనవరి నెలలోనే యల్లంపల్లి అవీప్రాతంలో ఏనుగులు వచ్చాయి. అడవిని వదిలి తాగునీటి కోసం యల్లంపల్లి సమీపంలోని చెరువు వద్దకు వచ్చి అక్కడి నుంచి పంట పొలాలపై పడి, అందిన పంటను తిని మిగిలిన పంటలను ధ్వంసం చేస్తుంటాయి. దీ ంతో రైతులు టపాకాయిలు, డప్పులు పెట్టుకోని పెద్దగాబ శబ్దాలు చేస్తూ ఏనుగులను తరి మేవారు. ఇలా మూడు రోజులుగా జరుగు తొ ంది. శనివారం రాత్రి 8 ఏనుగులు గుంపులుగా పంటపోలాపై పడ్డాయి. యల్లంపల్లి గ్రామ సమీ పంలోని మునికృష్ణ యాదవ్, వినోద్, నాగి రెడ్డి, వాసునాయుడు, గంగాధరం సంబం ధిం చిన వరి, అరటి, మామిడిచెట్లును ధ్వంసం చేశా యి. రాత్తి ఒంటిగంట సమయంలో రైతులకు చెందిన బోరుమోటారు, ఫెన్సింగ్ ని ధ్వంసం చేశాయి. ఇతర రైతులవి ఫెన్సింగ్ ధ్వంసం చ ేశాయి. రైతులకు 50 మామిడి చేట్లను ధ్వసం చేశాయి. ప్రస్తుతం కాయాలు లేకపోవడంతో కే వలం చేట్లు మాత్రమే ధ్వంసం చేశాయి. ప్రతి సంవ త్సరం మామిడి చేట్లద్వారా కాయాలు రాగానే లక్షల రూపాయాలు ఆదాయం పొందే వారమని, ప్రస్తుతం చేట్లు ధ్వంసం చేయడంతో మరో మూడు నెలల తరు వాత రానున్న ఆదాయం లక్షల రూపాయాలు నష్ట పోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరి, అరిటి పంటలు ధ్వంసమైన రైతులు లబోదిబో మం టున్నారు. ఏనుగుల వల్ల ప్రతి సంవత్సరం ఎంతో కొంత పంటను నష్టపోతున్నామని అధికారులు మాత్రం చర్యలు తీసుకోకుండా జాప్యం చేస్తున్నారని రైతులు వాపోతున్నారు.

సోలార్ పెన్సింగ్ ఏమైంది..?

చంద్రగిరి మండలం యల్లంపల్లి అటవీ సమీపంలో ప్రతి ఏడాది ఏనుగులు వచ్చి పంట నష్టం చేస్తుం డడంతో అధికారులు సోలార్ పెన్సింగ్ ఏర్పాటు చేసా మని గత 10 సంవత్సరాల కిందటే తెలిపిన అటవీశాఖ అధికారులు దీనిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని రైతులు మండిపడుతున్నారు. లక్షల్లో నష్టం వాటిల్లితే నష్టపరిహారం అందిస్తున్నారే తప్ప శాశ్వత పరిష్కారం చేయడం లేదు. అధికారులు కందకాలు తవ్విన వాటిని ఇంతవరకు పూర్తిస్థాయిలో రైతులకు అందుబాటులో లేకపోతే లేదని వాపోతున్నారు. అధికారుల నిర్లక్ష్యం రైతులకు శాపంగా మారిందని, ప్రతి సంవత్సరం లక్షలలో మామిడిపంట, వరిపంట నష్టపోతున్నామని రైతులు వాపోతున్నారు. ఇకనైనా అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



## బాలు కవితకు ప్రశంస



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్** శ్రీకాళహస్తి పట్టణం ఉపాధ్యాయులు కవి రచయిత, మిమిక్రీ కళాకారుడు కయ్యూరు బాలసు బ్రమణ్యంకు అయోధ్య రామ మంది రం నిర్మాణం సందర్భంగా మహతీ సా హితీ కవి సంగమం సంస్థ ఏర్పాటు చే సిన అయోధ్య రాము నికి అనంత కవి తార్చన కవితలు సంకలనంలో ఎంపిక కాబడి ప్రశంసాపత్రంనుఅంతర్జాలంలో అందచేశారు. రామునిపై వంద కవి తలు సంకలనం పుస్తకంలో తనకవిత కూడా చోటు చేసుకున్నందుకుచాలా ఆనందంగా ఉందని బాలు తెలియచేశారు.

## రైతులకు చెవిరెడ్డి కుటుంబం అండ



చంద్రగిరి నియోజకవర్గంలో రైతు కుటుంబాలకు చెవిరెడ్డి కుటుంబం అండగా నిలుస్తుందని పలువు వైఎస్ఆర్సిపి నాయ కులు తెలిపారు. చంద్రగిరి సంతలో రైతులకు, మహిళలకు, వ్య పారులకు దాదాపు వేయ్యి మందికి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అందజేసిన అన్నదానం చేశారు. ఈ సందర్భంగా చంద్రగిరి డివిజన్ పార్టీ అధ్యక్షుడు కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి మా ట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అండతో ప్రతి రైతును ఆదుకుంటున్నామని ప్రతి వ్యాపారికి ఆకలి తీరుస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా సీనియర్ నాయకులు కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు అశ్విని ప్రవీణ్ కుమార్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు పసల నాగరాజు, సర్పంచ్ వెంకటయ్య, నాయకుల సిద్ధిక్ భాషా, మదన్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## వైఎస్సార్సీపీ నాయకుడు వెంకట రెడ్డి మృతి

**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** మండల వైఎస్ఆర్సీపీ నాయకులు కలికిరి వెంకట రెడ్డి మృతి వైఎస్సార్సీపీ పార్టీకి తీరని లోటని ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి అన్నారు. బండక్రింద పల్లి వా టర్ షేడ్ చైర్మెన్ కలికిరి హరిక్రిష్ణా రెడ్డి వైఎస్సార్సీపీ పార్టీ బలో పేతానికి ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. ఆయన తండ్రి వెంకట రెడ్డి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గెలుపు కోసం, పార్టీ అభివృద్ధి కోసం కృషి చేశారని అన్నారు. వెంకట రెడ్డి మృ తి పార్టీకి తీరని లోటని అన్నారు. ఆయన భౌతికాయాన్ని సం దర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు రామనారాయణ రెడ్డి, సుధాకర్ రెడ్డి, శ్రీనాధ రెడ్డి, అశోక్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీల సంఘం
## జిల్లా కార్యదర్శి ప్రియదర్శిని హౌస్ అరెస్ట్..

చంద్రగిరి మేజర్ న్యూస్ ..గత 41 రోజులుగా అంగన్వాడీ కార్య కర్తలు సమ్మె చేస్తున్నారు. సమ్మెను ఉధృతం చేసేందుకు అంగ న్వాడీలు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. అంగన్వాడి కార్యకర్తలకు పలు రాజకీయ పార్టీల మద్దతు లభిస్తుంది. ఈ మేరకు సో మవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమరణ నిరాహార దీక్ష అంగ న్వాడీలు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అంగన్వాడీల అమ రణ నిరాహార దీక్షను భగ్నం చేసేందుకు దీశగా పోలీసులు ప్రయ త్నాలు చేస్తున్నారు. ఈ మేరకు ఐఎఫ్టియు అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ప్రియదర్శిని ఆదివారం సాయంత్రం తన నివాసంలో పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ఈ మేరకు ముఖ్య నాయకులను అరెస్టు చేసేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అరెస్టులతో ఉద్యమం ఆగదని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్పం దించి వెంటనే అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని ఆమె డిమాండ్ చేశారు. లేకుంటే సీఎం జగన్ మోహన్ రెడ్డి ఇంటికి పోవడం ఖాయం అని ఆమె తెలిపారు. తమ జీతం పెంచాలని డిమాండ్ చేస్తుంటే ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని విమర్శించారు

## జనసేనా - తెలుగుదేశం
## పార్టీ జెండాలను ఆవిష్కరణ

బంగారుపాలెం. మేజర్‌న్యూస్

బంగారుపాళ్యం మండల కేంద్రంలోని. లక్ష్మీపురంలో ఈరోజు జనసేనా మరియు తెలుగుదేశం పార్టీ జెండాలను ఆవిష్కరించడం జరిగినది, ఈ కార్యక్రమంలో ముఖ్యంగా జనసేనంతెలుగుదేశం యువత భారీ ఎత్తున పాల్గొనడం జరిగినది. త్వరలోనే చంద్రబాబు నాయుడు గారు మరియు పవన్ కళ్యాణ్ గారు కలిసి విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేసారు, అలానే జగన్మోహన్ రెడ్డి జైల్ కి వెళ్లడం కూడా కాయం అని వాపోయారు. ఇంక మిగిలివున్నది వైసీపీ గవర్నమెంట్ కి కేవలం 60 రోజులే అని ప్రస్తావించారు. జనసందోహం తో జై తెలుగుదేశం, జై జనసేన, జై చంద్రబాబు నాయుడు, జై పవన్ కళ్యాణ్ అని నినాదాలతో మారుమోగించారు టీడీపీం జనసేన,డీకే ఆది కేశవ నాయుడు మనవరాలు డీకే చైతన్య నాయకుల కొక ప్రకాష్ నాయుడు,హేమ చంద్ర నాయుడు,లోకానదా నాయుడు , భాష్యం వంశి,మడుపోలూరు సూరి ,జానేసేన అధ్యక్షుడు చంద్రయాన్ ,యువత రమేష్ ,కమలనాథ్ రెడ్డి జనసేన బాలు ,గొల్లపల్లి విక్కీ తదితరులు పాల్గొన్నారు

## సంకల్పలో అవయవదానం వర్క్ షాప్ విజయవంతం



తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్ ...స్థానిక తుడా రోడ్ లోని సంకల్ప సూపర్ స్పెషాలిటీ హాస్పి టల్ లో రెండు రోజులు పాటు నిర్వహించిన అవ యవదానం అవగాహన వర్క్ షాప్ విజయ వం తంగా ముగిసింది. ఆదివారం జరిగిన వర్క్ షాప్ కు మోహన్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్ట్ డాక్టర్ సునీల్ ష్రాఫ్, శ్రీపద్మావతి చిన్నపిల్లల హృద యాలయ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై అవయం దానంపై గు రించి వివరించారు. అవయవదానం అనేది ఎంతో గొప్పదని, మనం చనిపోయిన తర్వాత కూడా పలువురిలో బతకడం అదృష్టంగా భావించా లన్నారు. సంకల్ప సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఇంత గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అభినం దనీయమని కొనియాడారు. తిరుమల శ్రీవారి పాదాల చెంత ఉన్న శ్రీపద్మావతి చిల్డ్రన్స్ హార్ట్ హాస్పిటల్ లో ఇప్పటివరకు 11 గుండె మార్పిడి శస్త్ర చికిత్సలను విజయవంతంగా నిర్వహించామని డాక్టర్ శ్రీనాథ్ రెడ్డి గుర్తు చేశారు. తిరుపతిలో అవయవాల మార్పిడికి అన్ని సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ఎటువంటి అపోహలకు పోకుండా అవయవదానంకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం సంకల్ప హాస్పిటల్ చైర్మన్ బండ్ల నాగేశ్వర్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ నాగరాజులు మాట్లాడుతూ తమ ఆసుపత్రి ఆధ్వర్యంలో అవయవ దానంపై అవగాహన కల్పించడమే కాక, అవయవాల సేకరణ కేంద్రం ను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. అందరి సహకారంతో త్వరలోనే అవయవాల సేక రణకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన వర్క్ షాప్ లో అవయవ దానంపై పలువురు సందేహాలనుఅనుమాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ నాగరాజుతో మరి కొంతమంది స్వచ్ఛందంగా అవయవదానం చేసేందుకు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఈ కీలక ప్రాంతంలో తమ పరిజ్ఞానం, నైపుణ్యాలను మెరుగుపరచుకోవడానికి తిరుపతిలోని పలువురు వైద్యులు ఈ సెషన్‌కు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కంచి కామకోటి చిల్డ్రన్స్ హాస్పిటల్ సీనియర్ వైద్యులు సుదీప్ కుమార్, మోహన్ ఫౌండేషన్ డాక్టర్ సుజాత సూర్యమూర్తి, డాక్టర్ భాను చంద్ర, మాజీ రుయా సూపరింటెండెంట్ డాక్టర్ భారతి, సంకల్ప హాస్పిటల్ బిజినెస్ డెవలప్మెంట్ డైరెక్టర్ సోమేశ్వర్ బండ్ల, డైరెక్టర్ ప్రేమ్ కుమార్, డాక్టర్ అనంత నాగ్, వైద్యులు హాస్పిటల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే టికెట్ ను తనకు కేటాయించాలి...

### పిసిసి అధ్యక్షులకు లేఖ రాసిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మునికృష్ణయ్య

**చంద్రగిరి మేజర్ న్యూస్...**రానున్న సార్వత్రిక ఎన్నికల్లో చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ను తనకు కేటాయించాలని చంద్రగిరి మండలం తొండవాడకు చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముని కృష్ణయ్య పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిలమ్మకు ఉత్తరం రాశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మా ట్లాడుతూ, చంద్రగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎస్సీలకు కేటాయించాలని తాను ప్రదేశ్ కమిటీ అధ్యక్షులు షర్మిలమ్మను కోరినట్లుగా తెలిపారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ టికెట్ ను ఎసీ ్సలకు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన తాను కాంగ్రెస్ పా ర్టీలో ఉన్నానని చెప్పారు. గతంలో తాను మాజీ మంత్రి గల్లా అరుణకుమారి కి సలహాదారుగా ఉన్నానని ఆయన తెలిపారు. తనకు ఎమ్మెల్యే టికెట్ కేటాయిస్తే తమ సత్తా చాటి కాంగ్రెస్ పార్టీ విజయానికి దోహదపడతానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు తమకు అవకాశం కల్పించాలని ఆయన కోరారు.